# Information regarding Apostille/Attestation for documents

July 29, 2021

## దౌత్యపరమైన డాక్యుమెంట్‌ల కోసం అపోస్టిల్/అటెస్టేషన్‌కు సంబంధించిన సమాచారం

జూలై 29, 2021

ఒక డాక్యుమెంట్ అది ఉద్భవించబడిన దేశానికి సంబంధించిన చట్టపరమైన అధికారం కలిగిన సంస్థ ద్వారా అపోస్టిల్ (ఇ-అపోస్టిల్‌తో సహా) చేయబడిన తర్వాత, అటువంటి విదేశీ డాక్యుమెంట్‌లను ఏదైనా ఇతర సభ్య దేశంలో ఉపయోగం కోసం తిరిగి చట్టబద్ధం చేయాల్సిన అవసరాన్ని హేగ్ అపోస్టిల్ ఒడంబడిక-1961 రద్దు చేస్తోంది. అందువల్ల, అపోస్టిల్ చేయబడిన డాక్యుమెంట్‌ను భారత్‌లో ఉపయోగించేందుకు దాన్ని మళ్లీ భారతీయ మిషన్/పోస్ట్ ద్వారా అటెస్టేషన్ లేదా చట్టబద్ధం చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, హేగ్ అపోస్టిల్ ఒడంబడికలో భారత్ కూడా ఒక సభ్య దేశంగా ఉంది. హేగ్ అపోస్టిల్ ఒడంబడిక పూర్తి వివరాలు (టెక్స్ట్) మరియు దాని సభ్య దేశాల జాబితా https://www.hcch.net/en/instruments/conventions/specialised-sections/apostille లో అందుబాటులో ఉంది.

ఏదైనా అపోస్టిల్ చేయబడిన డాక్యుమెంట్‌ను భారత్‌లో ఉపయోగించడం కోసం మళ్లీ దాన్ని చట్టబద్ధం చేయాల్సిన అవసరాన్ని తొలగించిన విషయానికి సంబంధించి, భారత్‌లోని అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు (యూటీ), విద్యా సంస్థలకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన వెబ్‌సైట్ (https://www.mea.gov.in/Images/amb/apostille_circular_new.pdf )లో కూడా అప్‌లోడ్ చేయబడ్డాయి.

ఇతరత్రా ఏదైనా సమాచారం / స్పష్టత కోసం న్యూఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సీపీవీ విభాగాన్ని uscpv@mea.gov.in / dircpv@mea.gov.in లో సంప్రదించవచ్చు.

న్యూఢిల్లీ
జూలై 29, 2021

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.